ఆస్నాదకు చేరుకున్న బీసీ హక్కుల సాధన యాత్ర

చెన్నూరు, ఏప్రిల్ 9 : బీసీ హక్కుల సాధన కమిటీ యాత్ర మంగళవారం మండలంలోని ఆస్నాద గ్రామానికి చేరుకొంది. జిల్లా కమిటీ కన్వీనర్ మనోహర్, ప్రధాన కార్యదర్శి రాజన్న, కార్యదర్శి వెంకటేష్‌లు మాట్లాడుతూ బీసీలు ఐక్యత కోసం ఉద్యమించాలని, పోరాటాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయన్నారు. రాజు, నరసింహచారి, శ్రీనివాస్, వెంకటస్వామి, ఉస్మాన్ పాషా, రాజన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ | 6:33

బుధవారం

ఆర్అండ్‌బీ స్థలంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి



నీట మునిగిన ఎంసీహెచ్ భవనం (ఫైల్)

- భూ సర్వే చేపట్టిన ప్రైవేటు సంస్థ
- ఒకే ప్రాంగణంలో 600 పడకలతో ప్రణాళిక
- నాలుగు ఎకరాల పైచిలుకు స్థలం కేటాయింపు
- రూ.150 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం

మంచిర్యాల, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి అడుగు ముందుకు పడిం ది. ఒకే ప్రాంగణంలో 600 పడకల సామర్థ్యంతో ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు హామీ ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన ఎస్ఎస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఇంజనీర్లు భూమి సర్వే చేపట్టారు.

600 పడకలతో ఆసుపత్రి

జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాలశాఖకు చెందిన స్థలంలో 600 పడకల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం చేపట్టనున్నారు. మాతా, శిశు సంరక్షణ కేంద్రానికి స్థలం కేటాయించగా అదే ప్రాంగణంలో ఇతర ఆసుపత్రుల సముదాయాన్ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆర్అండ్‌బీ స్థలంలో నిర్మించాలని ప్రతిపాదించగా గోదావరి సమీపంలోని భూదాన్ యజ్ఞ బోర్డు భూముల్లోకి మార్చారు. అక్కడ రూ.17 కోట్ల అంచనాతో మాతా, శిశు సంరక్షణ కేంద్రం భవన నిర్మాణం చేపట్టగా 2022 మార్చి 4వ తేదీన అప్పటి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారు. అయితే 2022 జూలై 13న సంభవించిన భారీ వరదల కారణంగా ఆస్పత్రి భవనం మొదటి అం తస్తు మేర నీట మునిగింది. ఐదారు రోజులు నీటిలోనే ఉండటంతో తాత్కాలికంగా పేషెంట్లను జిల్లా ఆసుపత్రి తరలించారు. మంత్రి ప్రారంభించిన మూడు నెలలకే నీట మునగగా, మరుసటి ఏడాది కూడా భవనం మళ్లీ వరదల కారణంగా నీట మునిగింది. దీంతో శాశ్వత పరిష్కారం చేపట్టాలనే నిర్ణయానికి వచ్చారు. ఇందులో భాగంగానే రోడ్లు, భవనాలశాఖ స్థలాన్ని ఎంపిక చేశారు. ఆ స్థలంలో ఎంసీహెచ్‌తోపాటు జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

వైద్య ఆరోగ్యశాఖకు స్థలం అప్పగింత..

600 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రోడ్లు, భవనాల శాఖకు చెందిన దాదాపు 4 ఎకరాల పై చిలుకు స్థలాన్ని వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖకు అప్పగిస్తూ మార్చి 1న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ శ్రీనివాసరాజు మెమో జారీ చేశారు. దీంతో స్థలం వైద్య ఆరోగ్యశాఖకు బదిలీకాగా నూతన ఆస్పత్రి భవన నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో భూమి సర్వే చేపట్టగా, భవన నిర్మాణ ప్రణాళిక, అంచనా వ్యయం, తదితర నిర్మాణ పనుల నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నారు.



భూమి సర్వే చేపడుతున్న ప్రైవేటు సంస్థ ఇంజనీర్లు

ఎన్నికలు ముగియగానే టెండరింగ్..

పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున, అది ముగియగానే టెండర్లను ఆహ్వానించి, పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రూ. 150 కోట్ల అంచనాతో నిర్మాణ పనులు చేపట్టనున్నారు. రోడ్లు, భవనాలశాఖ అతిథి గృహంతోపాటు ఇతర కార్యాలయాలు, కొత్తగా నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని తొలగించే పనులు చేపట్టనున్నారు. అనంతరం ఆసుపత్రి భవన నిర్మాణ పనులు జరుగనున్నాయి.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జిల్లా అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న రఘునాథ్

ఏసీసీ, ఏప్రిల్ 9: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జిల్లా అభివృద్ధి జరిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రాష్ట్ర మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబులు ప్రధాని మోదీ, బీజేపీపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైనందున ప్రజలను తప్పుదోవ పట్టించడానికి బీజేపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాలుగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రూ.6,300 కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించి రైతులకు సబ్సిడీపై యూరియా, డీఏపీ అందిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే గడ్డం వివేకానంద బీజేపీలో ఉన్నప్పుడు ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ కోసం ఏ మంత్రిని కలువలేదని, ఇప్పుడు కర్మాగారాన్ని తానే తెరిపించాడని గొప్పలు చెప్పుకుంటున్నాడన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివేక్ స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఎంత మందికి ఉద్యోగాలు కల్పించారో చెప్పాలన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఒకే కుటుంబానికి టికెట్లు ఇచ్చి దళిత సమాజాన్ని అవమానించారన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 , యువతకు నిరుద్యోగ భృతి, వృద్ధులకు రూ.4 వేల పింఛన్ వంటి హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. దుర్గం అశోక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల పల్లకి సేవ



పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు

బెల్లంపల్లి, ఏప్రిల్ 9: బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే ఏరియాలోని రామాలయంలో మంగళవారం సీతారాముల పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. సీతారా ముల విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భజనల మధ్య ఊరేగింపు కొనసాగింది. ఆలయ అర్చకులు మల్లోజ్జల రవిశర్మ ఉగాది పంచాంగ శ్రవణం చేశారు. ఆలయంలో 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా రాంజీగోండు వర్ధంతి



రాంజీగోండ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కాసిపేట, ఏప్రిల్ 9: ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు రాంజీగోండ్ 167వ వర్ధంతిని మంగళవారం కొండాపూర్ యాప వద్ద తుడుందెబ్బ నాయకులు నిర్వహించారు. తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు రాంజీగోండ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వం రాంజీగోండ్ మ్యూజియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, ఆత్రం జంగు, భూమన్న, తిరుపతి, గోవర్ధన్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం

జైపూర్, ఏప్రిల్ 9: జైపూర్ మండలంలోని శివ్వారం గ్రామంలో రెండో తరగతి చదువుతున్న బాలిక (8)పై ఆటో డ్రైవర్ అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వైద్య సురేష్ (25) అనే ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఇంటి సమీపంలో ఓ చెట్టు వద్ద స్నేహితులతో ఆడుకుంటున్న బాలికకు ఐస్‌క్రీం కొనిస్తానని మాయ మాటలు చెప్పి ఇంట్లోకి తీసుకెళ్ళాడు. సెల్‌ఫోన్‌లో అశ్లీల చిత్రాలు చూపిస్తూ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక కనిపించకపోవడంతో ఆమె అమ్మమ్మ మనమరాలి కోసం వెతుకుతూ ఆడుకుంటున్న మిగితా చిన్నారులను అడిగింది. బాలికను తీసుకువెళ్లిన వ్యక్తి ఇల్లు చూపించడంతో అమ్మమ్మ ఇంట్లోకి వెళ్లగా బాలిక అత్యాచారానికి గురైనట్లు గుర్తించింది. పోలీసులు సోమవారం సురేష్‌ను అదుపులోకి తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు ఏసీపీ తెలిపారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

కోతులకు, పక్షులకు పండ్లు పంపిణీ

జైపూర్, ఏప్రిల్ 9 : షణ్ముక సాయి ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం జైపూర్ అటవీ ప్రాంతంలోని మల్లికార్జున ఆలయం జాతీయ రహదారి వద్ద కోతులు, పక్షులకు పండ్లు, నీరు, చిరుధాన్యాలు పంపిణీ చేశారు. ట్రస్టు ఆర్గనైజర్ బేతి సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి కాలం ఎండలు తీవ్రంగా ఉండడంతో కోతులు, పక్షులు నీరు, ఆహారం కరువైందనే ఉద్దేశ్యంతో ట్రస్టు ద్వారా తాగునీరు, పండ్లు పంపిణీ చేశామన్నారు. సభ్యులు విజయ్‌కుమార్, ప్రవీణ్, విద్యాసాగర్, సంజీవ్, సతీష్, పరశురాం పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా రాకేష్

ఏసీసీ, ఏప్రిల్ 9 : బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా పల్లి రాకేష్ నియమితులయ్యారు. ఆయనను నియమిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రాకేష్‌కు నియామక పత్రం అందించారు.

అసంఘటిత కార్మికులకు బీమాతోనే ధీమా



- నిరుపేద కుటుంబాలకు వరంగా మారిన సామాజిక భద్రత పథకం
- కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆర్థిక భరోసా
- ఈ శ్రమ్ పోర్టల్ సభ్యత్వంపై కార్మికులకు అవగాహన

కాసిపేట, ఏప్రిల్ 9: ప్రభుత్వ ఉద్యోగులు మినహా అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు అసంఘటిత కార్మికవర్గానికి చెందినవారే.భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులతో పాటు కుల వృత్తులను సైతం కార్మిక రంగంలో చేర్చి ప్రభుత్వం వివిధ పథకాలను అమలులోకి తెచ్చింది. తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతీ కార్మికుడు బీమా కలిగి ఉంటే అదనపు ప్రయోజనాలు పొందే అవ కాశం ఉంది. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు జీవితం కోల్పోయినా, అంగ వైకల్యం సంభవించినా, ఆరోగ్యం, ప్రసూతి ప్రయోజనాలు, వృద్ధాప్యం మొదలైన విషయాలపై తగిన సంక్షేమ పథకాలను రూపొందించి అసంఘటిత కార్మికులకు ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులతోపాటు కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ఆర్థిక భద్రతతో ప్రజలకు భరోసా కల్పించే విధంగా ఈ శ్రమ్ పోర్టల్‌ను అందు బాటులోకి తెచ్చింది. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకువచ్చేందుకు కార్మికశాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాలను నిర్వహిస్తూ అందరికి అవగాహన కల్పిస్తున్నారు.

జిల్లాలో 1566 మందికి లబ్ధి

జిల్లాలో అసంఘటిత రంగంలో 58754 మంది కార్మికులు సభ్యత్వం కలిగి ఉండగా ఈ శ్రమ్‌లో 1,08,156 మంది సభ్యత్వం కలిగి ఉన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ప్రమాదవశాత్తు ఐదుగురు కార్మికులు మృతిచెందగా ఒక్కో కుటుంబానికి రూ.6.30 లక్షల పరిహారం అందించారు. 74 మంది సహజ మరణం పొందగా ఒక్కో కుటుంబానికి రూ. 1.30 లక్షలు నష్టపరిహారం అందించారు. సభ్యత్వం కలిగిన కార్మికుల కుటుంబాల్లో ఆడ పిల్ల పెళ్లికి మ్యారేజ్ గిఫ్ట్ స్కీం ద్వారా 531 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.30 వేల చొప్పున అందించారు. ఆడపిల్ల కాన్పుకు మెటర్నిటీ బెనిఫిట్ స్కీం ద్వారా జిల్లాలో 952 కుటుంబాలకు రూ.30 వేల చొప్పున అందించారు. ఇలా జిల్లాలో 1566 మందికి కార్మిక శాఖ రూ. 5.80 కోట్లు అందజేసింది.

సద్వినియోగం చేసుకోండి ఇలా...

తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి కూలీ ఏడాదికి రూ.22 చొప్పున 5 ఏండ్లకు కలిపి రూ.110 చెల్లించాలి. 18 ఏండ్లపై బడిన 60ఏండ్లలోపు మహిళలు, పురుషులు అర్హులు. రేషన్ కార్డు, ఆధార్‌కార్డుతో పాటు బ్యాంకు చలాన్ జత చేసి సమీప లేబర్ కార్యాలయంలో అందజేయడంతో లేబర్ ఇన్సూరెన్స్‌లో సభ్యత్వం కలుగుతుంది.

ప్రయోజనాలు

పాలసీదారుడు సహజ మరణం పొందితే రూ. 1.30 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6 లక్షలు వస్తాయి. ఒకే ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఉంటే వివాహ నజరానాగా ఒక్కొక్కరికి రూ.30 వేలు అందజేస్తారు. ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు రూ.30 వేల చొప్పున చెల్లిస్తారు. బీమా పాలసీ పొందిన ఏడాది తర్వాత ప్రమాదం జరిగి 50 శాతం అంగవైకల్యం చెందితే రూ. 2.50 లక్షలు, పూర్తి అంగవైకల్యం అయితే రూ. 5 లక్షలు పరిహారం వస్తుంది.

బీమా పరిహారం పెంచాలి..

జాడి పోశం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు

భవన నిర్మాణ రంగంలోని కార్మికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పనులు చేస్తుంటారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. ప్రమాదాలు జరిగినప్పుడు చెల్లించే బీమా పరిహారాన్ని రూ. 15 లక్షలకు పెంచాలి. 60 ఏండ్లు నిండిన కూలీలకు పింఛన్ అందించాలి. ప్రమాదాల బారిన పడిన కార్మిక కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలి.

సభ్యత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం..

వినీత, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, మంచిర్యాల

అసంఘటిత రంగంలో పనిచేసే ప్రతీ కార్మికుడు లేబర్ ఇన్సూరెన్స్‌లో సభ్యత్వం కలిగి ఉండాలి. దీనిపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు పని స్థలాల్లో అప్రమత్తంగా ఉండి రక్షణ సూత్రాలు పాటిస్తూ పనిచేయాలి. కార్మికులందరు లేబర్ ఇన్సూరెన్స్ తీసుకుంటే కుటుంబాలకు ఆర్థిక భరోసాగా ఉంటుంది.

భక్తి శ్రద్ధలతో ఉగాది వేడుకలు

క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను జిల్లా ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఇంటి గుమ్మాలను అలంకరించి పచ్చడి, బూరెలను నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు. అనంతరం ఆలయాలను సందర్శించారు. సాయంత్రం వేద పండితులు పంచాంగ శ్రవణం చేశారు. ప్రజలు వారి వారి రాశిఫలాలను విన్నారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.



గూడెంలో ఆలయంలో భక్తుల పూజలు

ఏసీసీ, ఏప్రిల్ 9: క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. మంగళవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన నివాసంలో వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. అనంతరం పంచాంగాన్ని ఆవిష్కరించారు. సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహించారు. తూముల నరేష్, కౌన్సిలర్లు, పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు.

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఉగాది పచ్చడి, బూరెలను పంపిణీ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్‌రావు ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు చుంచు రాజ్‌కిరణ్, ఉపాధ్యక్షుడు ఒడ్నాల రవీందర్ ప్రధాన కార్యదర్శి సంతోష్, లక్ష్మణ్, రాజేశం, శ్రీనివాస్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్: నస్పూర్ మున్సిపాలిటీలో ఉగాది పర్వదినాన్ని పట్టణ వాసులు ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలకు వెళ్ళి దైవదర్శనం చేసుకున్నారు. భక్తిశ్రద్ధలతో ఇండ్లలో పూజలు చేసి ఏడాది అంతా మంచి జరుగాలని, శుభఫలితాలు కోరుకున్నారు. వేప పూత, మామిడి కాయ, చింత పండు, బెల్లం, ఉప్పు, కారంతో ఉగాది పచ్చడి తయారు చేశారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు.

దండేపల్లి: ఉగాది పండుగను ప్రజలు వారి ఇండ్లలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజామున స్నానాలను ఆచరించి ఇంటిలో ప్రత్యేక పూజలు చేశారు. రైతులు ఎడ్ల నాగలి అరకను కట్టి పెరడులో దున్ని వ్యవసాయ పనులను ప్రారంభించారు. ఆర్యవైశ్య మహిళలు ఉగాది ఫ్యామిలీ కిట్టి పార్టీ వేడుకలను జరుపుకున్నారు. ఉగాది పచ్చడి, బూరెలు తిన్నారు. మ్యాదరిపేటలో లయన్స్ క్లబ్, దండేపల్లిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పచ్చడి పంపిణీ చేశారు. గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానం, నర్సాపూర్ భ్రమరాంభిక మల్లిఖార్జునస్వామి, మ్యాదరిపేట లక్ష్మినారాయణస్వామి దేవాలయం, దండేపల్లి సీతా రామాంజనేయ స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయాల్లో వేదపండితులు, అర్చకులు పంచాంగ శ్రవణం చేశారు. ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.



పంచాంగ శ్రవణంలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న సభ్యులు

కన్నెపల్లి: మండలంలో ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రైతులు పొలాల వద్దకు వెళ్లి వ్యవసాయ పనులను ప్రారంభించారు. పలువురు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఇండ్లలో ఉగాది పచ్చడి, బూరెలు, పిండి వంటలు చేసుకున్నారు. ఆలయాల్లో పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు.

వేమనపల్లి: ఉగాది పురస్కరించుకొని ప్రజలు ఉదయమే ఇండ్లను శుభ్రం చేసుకుని మామిడి తోరాణాలు, పూలతో అలంకరించారు. రైతులు పొలాల వద్దకు వెళ్లి పూజలు చేసి వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఇండ్లలో ఉగాది పచ్చడి, బూరెలు, పిండి వంటలతో సందడిగా గడిపారు.

హాజీపూర్: మండల ప్రజలు షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి తయారు చేసి సేవించారు. బూరెలు, పిండి వంటలతో ఆరగించారు. ఉదయం నుంచే భక్తులతో దేవాలయాలు సందడిగా మారాయి. సాయంత్రం ఆలయాల ప్రాంగణంలో పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. రైతులు ఎద్దులకు, నాగళ్లకు పూజలు నిర్వహించి వ్యవసాయ పనులను ప్రారంభించారు.



సాయిబాబా ఆలయం పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు





ఆస్నాదలో వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్న రైతులు, పచ్చడి పంపిణీ చేస్తున్న మున్నూరు సంఘం నాయకులు

చెన్నూరు: చెన్నూరు పట్టణం, మండలంలో ఉగాది పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇండ్లను మామిడి తోరణాలతో అలంకరించారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పిండి వంటలు చేసుకున్నారు. రైతులు ఎడ్లకు పూజలు నిర్వహించి వ్యవసాయ పనులను ప్రారంభించారు. విశ్వబ్రాహ్మణులు మహమ్మాయి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ప్రత్యేక వంటలను తయారు చేసి నైవేద్యంగా సమర్పించారు. పనిముట్లకు పూజలు చేశారు.

కాసిపేట: ఉగాది పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే ఇండ్లను తోరణాలతో అలంకరించి ఉగాది పచ్చడిని సేవించారు. దేవాపూర్, ధర్మారావుపేట, కాసిపేట, సోమగూడెం దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాసిపేట 2వ గనిపై అధికారులు కార్మికులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

నెన్నెల: క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను మండలంలో వైభవంగా జరుపుకున్నారు. రైతన్నలు వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. కాడెడ్లకు పూజలు చేసి చేలల్లో తొలిసాలు వేశారు. భక్తులు దైవ దర్శనాల కోసం ఉదయం నుంచే ఆలయాల వద్ద బారులుతీరారు. ఉగాది పచ్చడిని ఇచ్చిపుచ్చుకుంటూశుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కోటపల్లి: ఉగాది వేడుకలను ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి సేవించారు. ఉదయం నుంచే భక్తులతో దేవాలయాలు సందడిగా మారాయి. సాయంత్రం ఆలయాల ప్రాంగణంలో పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. రైతులు పొలం పనులను ప్రారంభించి ఎద్దులకు, నాగళ్లకు పూజలు చేశారు.

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లా కేంద్రంలో ఉగాది పండగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఇండ్లను మామిడి తోరణాలతో అలంకరించారు. మహిళలు ఇండ్ల ఎదుట ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ముగ్గులు వేశారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రామకృష్ణాపూర్: పట్టణంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పాటు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా పార్టీల నాయకులు శుభాకాంక్షలను తెలియజేశారు.

మందమర్రిరూరల్: మండలంలో ఉగాది పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పచ్చడి తయారు చేసి సేవించారు. పిండి వంటలు చేసుకున్నారు. ఆలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించారు.

భీమారం: మండల కేంద్రంతోపాటు ఆలయాల్లో పూజలు చేశారు. ఉగాది పచ్చడి సేవించారు. కోదండ రామాలయంతోపాటు ఆలయాల్లో పంచాంగ శ్రవణం చేశారు.

మందమర్రిటౌన్: పట్టణంలోని మార్కెట్ సెంటర్ హనుమాన్ ఆలయం వద్ద సీఐ శశిధర్‌రెడ్డి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ నిర్వాహకులు పిల్లి రవి పాల్గొన్నారు. పాత బస్టాండ్‌లో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో పచ్చడి పంపిణీ చేశారు. అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు రాజిరెడ్డి, పోలు శ్రీనివాస్, నామిని ముత్తయ్య, సభ్యులు గాండ్ల సంజీవ్, బట్టు రాజ్‌కుమార్, సురేందర్, నర్సయ్య, రాజయ్య పాల్గొన్నారు. ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు అజిమొద్దీన్ పాల్గొన్నారు. పట్టణ వ్యాపారి ప్రభాకర్ మార్కెట్‌సెంటర్లో పచ్చడి, మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. బాలాజీ, విజయ్ పాల్గొన్నారు.



కన్నెపల్లి ఆలయంలో పంచాంగ శ్రవణం వింటున్న ప్రజలు

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35	నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00	సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50,	సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
		సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.50,8.35	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.10,1.15,7.45,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,4.20,7.20,10.25	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,4.30,7.40	సినిమాస్ - బాలానగర్ 1.30,7.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.25,4.05,10.35	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,4.45,10.40	సినిమాస్ - చందానగర్ 1.30,7.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,4.20,7.55,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55,7.55	సినీటౌన్ - మియాపూర్ 10.10,7.50
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,7.45	సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.55,7.55	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,7.50
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50,7.35,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 11.30,1.40,7.50	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.45
గలేరియా - పంజాగుట్ట 10.20,7.45,10.50	సుధా - శాలిబండ 2.10,11.05	మూవీటైమ్ - అమీర్‌పేట 1.30,7.00
బిగ్‌కాప్ - హైటెక్‌సిటీ 10.25,4.05,10.35	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.30,1.40,7.50	ఎస్.ఎల్.ఎఫ్ - గచ్చిబౌలి 2.30,10.55
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.15,5.10,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.40,1.15,10.25	ప్రైమాల్ - సనత్‌నగర్ 10.00 pm
పివిఆర్ - ముసారాంబాగ్ 10.50,4.50,10.40	సినీమార్క్ - ఆర్.సి.పురం 10.40,1.25,7.20,10.25	టివోలి - సికింద్రాబాద్ 11.00,4.30
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 1.00,7.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,4.20,10.45	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.30
అత్రియమ్ - గచ్చిబౌలి 10.25,4.05,10.35	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,7.25,10.35	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,9.30
ఎస్‌జి నోమ - మల్లాపూర్ 1.00,7.40	ఏషియన్ రాధిక - కాప్రా 4.20,10.20	షా షమాషేహ - చింతల్ 11.15,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.25,4.40,7.25	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.35,4.45,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40	ఎంజిబిఎస్ సినీప్లెక్స్ - నారపల్లి 10.35,1.30,4.40,10.20	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,1.30,4.20,10.45

శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	సుదర్శన్ 70ఎంఎం - బాలానగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
తార్నాక 70 ఎ/సి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.30,9.30	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00	ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,2.15,6.00,9.15
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00	SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	

కెకెఆర్ కాంప్లెక్స్ - కరీంనగర్	రేఖా - నిజామాబాద్	VLS శ్రీరామ - జగిత్యాల	బిగ్‌సినిమాస్ - సిద్దిపేట
ఎస్‌వి - వరంగల్	వేణు - నిజామాబాద్	పివిమాల్ - ఆర్మూర్	అరుణ - మహబూబాబాద్
KPS అనిత - ఖమ్మం	విజయ - నిజామాబాద్	ప్రియ డీలక్స్ - కామారెడ్డి	ప్రభాకర - సిద్దిపేట
తిరుమల - కరీంనగర్	నటరాజ - నిర్మల్	సాయిబాబా - పెద్దపల్లి	శ్రీదేవి - మహబూబ్‌నగర్
ప్రభవ - కరీంనగర్	శ్రీదేవి - హుజూరాబాద్	మల్టీప్లెక్స్ - గద్వాల్	సాయిరాం - అచ్చంపేట
శ్రీనివాస - కరీంనగర్	ఉదయ్ - గోదావరిఖని	శ్రీనివాస - మిర్యాలగూడ	మహేశ్ సినిమాస్ - రాయదుర్గ్

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎం.ఎం - నారాయణగూడ

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీమార్క్ - ఆర్.సి.పురం
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
బిగ్‌కాప్ - హైటెక్‌సిటీ	ఎంజిబిఎస్ సినీప్లెక్స్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినిమాస్ - బాలానగర్
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి	సినిమాస్ - చందానగర్
అత్రియమ్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్
ఎస్‌జి నోమ - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎఫ్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ	ప్రైమాల్ - సనత్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్	షా షమాషేహ - చింతల్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్

GLOBAL CINEMAS RELEASE

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.15,2.15,6.15,9.15	ఇంద్ర పద్మావతి 70 - కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
	కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,3.50,8.40	ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.50,7.45,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.25,7.20,10.20	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,8.00,10.50	ఎంజిబిఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 4.25,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,7.50,10.50	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35,7.55,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.30,2.30,8.05,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,5.00,10.40	సినిమాస్ - బాలానగర్ 11.00,7.50,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 2.35,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,8.20,11.20	సినిమాస్ - చందానగర్ 11.00,7.50,10.40
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.25,8.00,11.00	సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.10,8.20,11.10	సినీటౌన్ - మియాపూర్ 2.35,11.00
గలేరియా - పంజాగుట్ట 10.45,8.00,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 11.20,8.20,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.35,11.00
బిగ్‌కాప్ - హైటెక్‌సిటీ 2.10,7.50,10.50	సుధా - శాలిబండ 2.10,8.20,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,10.45
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.05,7.50,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.20,7.45,10.35	మూవీటైమ్ - అమీర్‌పేట 7.15 pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.15,8.00,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.30,4.25,7.30,10.20	ఎస్.ఎల్.ఎఫ్ - గచ్చిబౌలి 1.45,7.45
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 10.50,4.40,10.30	సినీమార్క్ - ఆర్.సి.పురం 11.00,4.35,7.30,10.40	ప్రైమాల్ - సనత్‌నగర్ 7.45 pm
అత్రియమ్ - గచ్చిబౌలి 2.25,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00,4.35,7.40,10.30	టివోలి - సికింద్రాబాద్ 12.00,8.00
ఎస్‌జి నోమ - మల్లాపూర్ 10.50,4.40,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.05,4.35,7.25,10.30	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.30,6.30,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,7.35,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45,7.30,10.30
		మూవీమ్యాక్స్ - మౌలాలి 1.15,7.45
		జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.40,7.35,10.35

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
SVC **జెమిని** 70ఎంఎం - మంచిర్యాల

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్లెస్ సత్య - కవాడిగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	జిఎస్ఎమ్ - మదీనగూడ
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్క్ - ఆర్.సి.పురం
ఎస్‌జి నోమ - మల్లాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి

SHIVA SAI FILMS 9030161717

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.05,1.00,2.05, 4.00,7.00,8.00,10.00	సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50	సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,1.05,4.45,7.30,11.10	సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,1.40,1.55,4.50,7.40,11.15	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.30,10.30
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,1.15,4.25,7.40,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.55,4.50,7.45,10.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,2.15,4.30,8.15,10.30

జీవితాలు 70 - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00	స్వప్న 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
శ్రీవెంకటేశ్వర 70 - 11.15,2.30,6.00,9.30	సాయిరంగ 70 - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
రంగ 70 - అల్వాల్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
	విజయంతి 70ఎంఎం - నాచారం
	గణేష్ 70ఎంఎం ఎ/సి - శంషాబాద్
	ASIAN ముకుంద్ 70ఎంఎం - మేడ్చల్

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am	తాప్లారి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్క్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
బిగ్‌కాప్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజిబిఎస్ సినీప్లెక్స్ - నారపల్లి 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00
అత్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05	సినీటౌన్ - మియాపూర్ 5.35pm
ఎస్‌జి నోమ - మల్లాపూర్ 5.15pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎఫ్ - గచ్చిబౌలి 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ	ప్రైమాల్ - సనత్‌నగర్ 4.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.15pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm	షా షమాషేహ - చింతల్
సుధా - శాలిబండ 8.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm

GLOBAL CINEMAS RELEASE

ఘనంగా భూమి సుపోషణ్ కార్యక్రమం


నర్సింగాపూర్‌లో పూజ కార్యక్రమం

హాజీపూర్, ఏప్రిల్ 9: గ్రామభారతి ఆధ్వర్యంలో మండలంలోని నర్సింగాపూర్‌లో మంగళవారం భూమి సుపోషన్, గోమాత పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కరీంనగర్ విభాగ్ గ్రామ వికాస్ ప్రముఖ్ జంగంపల్లి రాజేష్ హాజరై మాట్లాడారు. గ్రామ భారతి గుడి, బడి, అమ్మ ఒడి సరుకుల అంగడి విషయాలపై పనిచేస్తుందన్నారు. రైతులు సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. గ్రామ భారతి జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి తిరుపతి, ఎఫ్‌పీసీ డైరెక్టర్‌లు పూస్కూరి శ్రీనివాసరావు, బొడ్డు శంకర్, లగిశెట్టి వెంకటి, కస్తూరి మల్లేష్, నారాయణ, నల్ల శంకరయ్య, నందయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

హన్మాన్ దీక్షల స్వీకరణ

దండేపల్లి, ఏప్రిల్ 9 : ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలోని అంజనేయస్వామి మందిరంలో మంగళవారం భక్తులు హనుమాన్ దీక్షలు స్వీకరించారు. ఈనెల 23న హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి సుమారు 620మంది పైగా భక్తులు దీక్షలు స్వీకరించారని అర్చకులు తెలిపారు. ఆలయ సమీపంలో ఉన్న గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు మాలధారణను స్వీకరించారు. అనంతరం హనుమాన్ చాలీసా పఠనం చేశారు. సత్యనారాయణ స్వామి, అయ్యప్ప, సాయిబాబా, పంచముఖి అంజనేయస్వామిలను దర్శించుకొని పూజలు చేశారు.

అన్నదానం చాలా గొప్పది


అన్నదానం చేస్తున్న ఏసీపీ రవికుమార్

బెల్లంపల్లి, ఏప్రిల్ 9: అన్నిదానాల్లోకెల్లా అన్నదానం చాలా గొప్పదని ఏసీపీ రవికుమార్ పేర్కొన్నారు. జనహిత అన్నపూర్ణ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం జనహిత సభ్యులు జక్కుల స్వప్న- శ్రీనివాస్‌గౌడ్ దంపతులు ఏర్పాటుచేసిన అన్నదానంలో ఏసీపీ పాల్గొన్నారు. ఏసీపీ మాట్లాడుతూ నిరుపేదలు, బాటసారుల ఆకలి తీర్చేందుకు అన్నదానం చేపట్టం సంతోషంగా ఉందన్నారు. సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్, శ్రీనివాస్‌గౌడ్, రవి, గిరి ప్రసాద్, బాలాజీ, నర్సయ్య, రాజన్న, సదానదం, గణేష్, గురుస్వామి, అక్షయ్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

తాండూర్, ఏప్రిల్ 9: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం పట్టుకున్నట్లు ఎస్‌ఐ జగదీష్‌గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రేచిని గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా కన్నెపల్లి మండలం జన్కాపూర్ గ్రామానికి చెందిన గుల్లా రాకేష్ అనే వ్యక్తికి చెందిన వాహనంలో 12.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడిందన్నారు. బియ్యం వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి రాకేష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

నెన్నెల, ఏప్రిల్ 9: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ అన్నారు. ప్రలోభాలకు గురికాకుండా ఇష్టమైన నాయకుడికి ఓటువేయలని కోరారు. మంగళవారం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన కుశ్నపల్లి, కొత్తూరు ప్రజలతో సమావేశమై మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు తోడ్పాటునందిచాలని కోరారు. ఎన్నికల సమయంలో గొడవలకు దిగినవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సీ-విజిల్ యాప్ గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. . బాంబ్ స్క్వాడ్‌తో కల్వర్టులు, బ్రిడ్జీలను పరిశీలించారు. హెచ్‌సీ విజయ్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 9: రామకృష్ణాపూర్ ఓసీపీ ఆవరణ ఆర్కే 5 శివాలయం వద్ద మంగళవారం శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రవి కుమార్ ఆధ్వర్యంలో క్రోధినామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శివ పార్వతుల కల్యాణ మహోత్సవం ఆలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవం తిలకించేందుకు మందమర్రి, రామకృష్ణాపూర్, మంచిర్యాలతో పాటు మహారాష్ట్రకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పూర్ణానంద్ కుమార్ సింగ్, బాపూజీ శ్రీనివాస్, దిలీప్‌కుమార్, రాజేశ్వర్‌రావు, అశోక్, ఉపేందర్‌లు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

చలివేంద్రాల ఏర్పాటు

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 9 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో మంగళవారం సాధ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడు రామిండ్ల తిరుపతి మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేశామన్నారు. సభ్యులు నరేష్, సతీష్‌కుమార్, రమేష్, కిశోర్, విష్ణు, మధు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: మ్యాదరిపేట బస్టాండ్ సమీపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం మండల లయన్స్ క్లబ్ నిర్వాహకులు ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మలికార్జున్ మాట్లాడుతూ రోజు రోజుకు ఉష్ణోగ్రత పెరుగుతుండటంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకుండా చలివేంద్రం ఉపయోగ పడుతాయన్నారు. కుంచె కిషన్, రాజన్న, పాత శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

అక్రమవసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న సంకె రవి

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 9: సీపీఐఎం పేరుతో అక్రమవసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి సంకె రవి పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పార్టీతో సంబంధం లేని గుమాస బ్రహ్మానందం, గోవర్ధన్‌లు సీపీఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ పేరుతో రశీదు బుక్కులు వేసుకుని ప్రముఖుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారితో తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఎవరైనా పార్టీ పేరుతో వసూళ్లకు వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ విషయంపై తాము పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. నాయకులు ప్రకాష్, రాజేశ్వరి, అశోక్, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

వృథాగా పోతున్న నీరు



మందమర్రిటౌన్, ఏప్రిల్ 9: ప్రజలు నీటి కోసం అల్లాడుతుండగా మరో వైపు మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీ అయి నీరు వృథాగా పోతోంది. పట్టణంలోని 1వ జోన్ మార్కెట్ ఏరియాలో మంగళవారం గంటకు పైగా నీరంతా పోయింది. నీరు లీకవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడు తున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ కనెక్షన్‌లు రోడ్డుపైనే పైపులు ఉండడంతో వృథాగా పోతుందని ప్రజలు పేర్కొంటున్నారు. నీరు లీకేజీ కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

పీఆర్‌టీయూ తెలంగాణ ఆవిర్భావ వేడుకలు


మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డీఈవో యాదయ్య

ఏసీసీ, ఏప్రిల్ 9: పీఆర్‌టీయూ తెలంగాణ ఆవి ర్భావ వేడుకలను మంగళవారం జిల్లా కేంద్రంలోని హైటెక్‌సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా డీఈవో యాదయ్య హాజరై మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. డీఈవో మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం ఉగాదిని పురస్కరించుకుని సంతోష్ శర్మచే పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంఈవో జాడి పోచయ్య, టీఎన్‌జీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడియారం శ్రీహరి, రామ్మోహన్, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమాండ్లు, రాథోడ్ రమేష్, నాయకులు వీరశంకర్, శైలజ, సాంబయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొడుకు, కోడలు మధ్య గొడవ

అడ్డువెళ్ళిన తండ్రికి గాయాలు

నస్పూర్, మార్చి 9: కొడుకు, కోడలు గొడవపడగా అడ్డువెళ్ళిన తండ్రి బూర్ల రవీందర్‌పై కొబ్బరి బొండాలు కొట్టే కత్తితో దాడి చేశారు. సీసీసీ చేపల మార్కెట్ సమీపంలో కొడుకు, కోడలు ఇంటి ఎదుట కూరగాయలు, కొబ్బరి బోండాలు వ్యాపారం నిర్వహిస్తున్నారు. మంగళవారం సాయంత్రం వారు ఘర్షణ పడుతుండగా రవీందర్ అడ్డుకునే ప్రయత్నం చేశాడు. నీవెంది నాకు చెప్పేది అని కొడుకు రాజు తండ్రిని కొట్టడంతో తల వెనుక భాగంలో తీవ్ర గాయమైంది. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ అసుపత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. రవీందర్ అల్లుడు సాంబారి మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి కుమార్ తెలిపారు.

వాటర్ కూలర్ ఏర్పాటు అభినందనీయం

మందమర్రి టౌన్, ఏప్రిల్ 9 : సొంత నిధులతో వాటర్ కూలర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. మార్కెట్ సెంటర్ ఆంధ్రబ్యాంకు వద్ద కడాలి శ్రీనివాస్ తండ్రి రామయ్య జ్ఞాపకార్థం రూ.40 వేలతో వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేయగా సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను అభినందించారు విజయ్, పోలు శ్రీనివాస్, సొత్కు సుదర్శన్, మంద తిరుమల్, జమాల్పూరి నర్సింగ్, శ్రీనివాస్, కృష్ణ, డా. శ్రీనివాస్, లూథర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా భరత్

తాండూర్, ఏప్రిల్ 9 : బీజేపీ తాండూర్ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన దూడపాక భరత్ నియమితులయ్యారు. ఆయనను నియమిస్తూ మంగళవారం జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ నియామక పత్రం అందించారు. రజనీష్‌జైన్, పట్టికృష్ణ, శ్రీకృష్ణదేవరాయలు, శేషగిరి, చిరంజీవి, మహీధర్‌గౌడ్, కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఆలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ

నస్పూర్, మార్చి 9: హౌసింగ్ బోర్డు కాలనీలోని లక్ష్మి గణపతి దేవాలయంలో మంగళవారం క్యాలెండర్‌ను ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతిరావు, ప్రధానార్చకులు గంగారపు వంశీకృష్ణ శర్మలు ప్రారంభించారు. అంతకు ముందు పండితులు గంగారపు రాంమూర్తిశర్మ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించారు.

ఏసీసీ: జిల్లా ఎల్లాపి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. పండితులు రాజేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కల్వల సుధాకర్‌రావు, కార్యదర్శి మల్లికార్జున్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. గోపాల్‌రావు, రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, హన్మంతరావు పాల్గొన్నారు.

జన్నారం: మండలంలో ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే ప్రతి ఇల్లు పచ్చని తోరణాలతో కళకళలాడింది. గ్రామాల్లోని ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పచ్చడి సేవించారు. అలాగే పంచాంగ శ్రవణం రాశుల వారీగా ప్రజలు శ్రద్ధగా విన్నారు.

రామకృష్ణాపూర్: క్రోధ నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రామకృష్ణాపూర్ గణపతి ఆలయంలో పంచంగా శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ, సతీష్‌శర్మ, రాజేందర్ శర్మ, వంశీ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానం


అవార్డులు అందజేస్తున్న అకాడమీ సభ్యులు

మందమర్రిటౌన్, ఏప్రిల్ 9: క్రేజీ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం మంజునాథ గార్డెన్‌లో ఉగాది పండుగ సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉత్సవాలను సినిమా నటుడు సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలందించిన వారికి అవార్డులు అందించారు. కళాకారులు నృత్యాలు చేశారు. అంతడుపుల నాగరాజు, శాంకరి, రాము తదితరులు పాల్గొన్నారు. ఐఎన్‌టీయూసీ యూనియన్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాంపెల్లి సమ్మయ్యకు కార్మిక శక్తి అవార్డును సురేష్ అందజేశారు. సురేష్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా కార్మిక రంగంలో సేవలందిస్తున్న సమ్మయ్యకు అవార్డు అందజేశామన్నారు. అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు అంతడుపుల నాగరాజు, ఉప్పులేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రాంజీగోండ్‌కు ఘన నివాళి


ఆసిఫాబాద్‌లో నివాళులు అర్పిస్తున్న గిరిజన నాయకులు

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 9: ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల సమీపంలో రాంజీగోడ్ చౌరస్తాలో రాజ్‌గోండ్ సేవా సమితి గోడ్వాన పంచాయతీ, రాయిసెంటర్ ఆధ్వర్యంలో రాంజీగోండ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద పలువురు నివాళులు అర్పించారు. నిర్వహించారు. ఈ సందర్భంగా రాంజీగోండ్ వారసుడు మర్సుకోల తిరుపతి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ రాంజీగోండ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, తిరుపతి, పర్చాకి కేశవ రావు, కుర్సింగె మోతిరాం, నర్సింగరావు, జాలీంషా, గంగారాం, బాదిరావు,రాము, సందీప్, తిరుపతి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి: కేస్లాగూడ గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు రాంజీగోండ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవవిజయ్, గ్రామపెద్దలు జ్యోతిరాం, చిన్ను, శ్రీకాంత్, సోనేరావు, జయసూర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బెజ్జూరు: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో రాంజీగోండ్ జర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుష్పలత, నాయకులు చిన్నయ్య, రాజన్న, ఖాజాసమియొద్దీన్, జ్యోతి, మల్లేష్, దేవాజీ, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌లొద్దికి తరలివచ్చిన సేవాలాల్ భక్తులు


మాట్లాడుతున్న రామారావు మహారాజ్

కెరమెరి, ఏప్రిల్ 9: ఉగాది పర్వదినం సందర్భంగా సేవా లాల్ భక్తులు శంకర్‌లొద్ది శివలింగాన్ని దర్శించుకున్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి సేవాలాల్ భక్తులు భారీగా తరలి రావడంతో మంగళవారం శివాలయం సేవాలాల్ నినాదాలతో మార్మోగింది. ఆధ్యాత్మిక గురువు ప్రేంసింగ్ మహారాజ్ తపస్సు చేసిసిన పుణ్యస్థలమని దీక్ష గురువు రామారావు మహారాజ్ అన్నారు. శంకర్‌లొద్ది శివాలయాన్ని ప్రతి ఏటా ఉగాది రోజున దర్శించుకుంటే శుభం జరుగుతుందని చెప్పారు. అనంతరం మహా బోగ్ బందార కార్యక్రమాన్ని రామారావు మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే సే వాలాల్ దీక్షాపరులు పాదయాత్రగా మహారాష్ట్రలోని పొరదేవి ఆలయానికి నేటి నుంచి బయలుదేరనున్నారు. అనార్‌పల్లి మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్‌రాథోడ్, శేషారావు, రూర్‌లాల్‌నాయక్, వెంకట్‌రావు నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

'మహర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

జైనూర్, ఏప్రిల్ 9: తెలంగాణలో అత్యంత వెనుక బడి ఉన్న నిరుపేద నేతకాని మహర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కాంబ్లే కోరారు. జైనూర్, సిర్పూర్ (యు) మండల కేంద్రాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన మహర్ సమాజ చైతన్య కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పలు కులాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పిస్తున్న తరుణంలో మహర్ నేతకానిల అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కులస్తులు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు భగవాన్ ఇనకరె. మానె మిలింద్, సోనకాంబ్లే జనార్ధన్, కాంబ్లే బాబ సాహెబ్, చంద్రభాన్, రాజు, బాబు గాయక్‌వాడ్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధర పైపైకి

- కేజీ రూ. 300 - సామాన్యుల బెంబేలు



వాంకిడి, ఏప్రిల్ 9: చికెన్ ధరలు కొండెక్కాయి. వారం రోజుల కింద కిలో చికెన్ రూ. 200లోపు ఉండగా ప్రస్తుతం కిలో చికెన్ ధర ఏకంగా రూ. 300 పలుకుతోంది. పెరిగిన ఎండలతో పాటు కోళ్ల ఉత్పత్తి తగ్గడమే దీనికి ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు. గడిచిన కొద్ది రోజులుగా చికెన్ ధరలు అమాంతం పెరిగి పోతుండడంతో సామాన్యులు కొనలేక బెంబేలెత్తిపోతున్నారు. వేసవి కావడంతో అధిక ఉష్ణోగ్రతకు కోళ్లు చనిపోతుంటాయి. దీనికి తోడు పెళ్లిళ్లు, రంజాన్ నేపథ్యంలో హరీస్ తయారీకి ఎక్కువగా చికెన్ వాడడం వల్ల డిమాండ్ పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. బర్డ్‌ఫ్లూ వదంతులతో ఇటీవల మూడు నెలల కాలంలో రైతులు ఎక్కువగా బ్రాయిలర్ కోళ్లను పెంచేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా కోళ్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. మార్కెట్‌లో చికెన్ డిమాండ్‌కు తగ్గ కోళ్ల ఉత్పత్తి లేకపోవడం, ఎండ వేడిమితో కోళ్లు చనిపోతుండడం వ ల్ల చికెన్ రేట్లు ఆకాశాన్ని అంటాయని వ్యాపారులు చెబుతున్నారు. ఏప్రిల్, మే నెలలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నందున కోడి కూర ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు తెలిపారు. పెరుగు తున్న చికెన్ ధరలతో ఇక సామాన్యులు కూడా కోడి కూర తినలేక కోడి గుడ్డుతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

కాగజ్‌నగర్, ఏప్రిల్ 9: కాగజ్‌నగర్ మండలం ఈసుగాం ప్రాంతంలో వేర్వేరు చోట్ల పోగొట్టుకున్న మూడు సెల్ ఫోన్లను సంబంధిత వ్యక్తులకు ఆదివారం ఎస్సై రామన్‌కుమార్ అందజేశారు. సెల్ ఫోన్ల విషయంలో జాగ్రత్త ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్సై హీరామాన్, కానిస్టేబుల్ నయీం పాల్గొన్నారు.

అనారోగ్యంతో గర్భిణి మృతి

జైనూర్, ఏప్రిల్ 9: మండలంలోని దుబ్బగూడ పంచాయతీలో గల లక్ష్మణ్ పటేల్‌గూడకు చెందిన ఆత్రం లక్ష్మి(30) అనే గర్భిణి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందనట్లు గ్రామస్థులు తెలిపారు. అనారోగ్యంతో ఉన్న లక్ష్మిని కుటుంబ సభ్యులు జైనూర్ పీహెచ్‌సీకి తరలించారు. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఉట్నూరు సివిల్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిందని స్థానికులు తెలిపారు. ఈ విషయమైన సంబంధిత హెల్త్ ఎక్స్‌టెన్షన్ అధికారి పవార్ దిలిప్‌ను వివరణ కోరగా దుబ్బగూడ గ్రామానికి చెందిన గర్భిణీ ఆత్రం లక్ష్మి దగ్గు దమ్ముతో మృతి చెందిందని తెలిపారు.

పీఆర్టీయూ జెండా ఆవిష్కరణ


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 9: కాగజ్‌నగర్ పట్టణంలో మంగళవారం పీఆర్టీయూ తెలంగాణ సంఘ ఆవిర్భావ వేడుకల సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తౌటం శ్యాం సుందర్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పీఆర్టీయూ దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకుల ముడిమడుగుల తిరుపతి, రాజేశ్వర్, కటుకం మధూకర్, సుధాకర్, వనమాల రాజేష్, చంద్రశేఖర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

'కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాలి'

కెరమెరి, ఏప్రిల్ 9: కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలు బలోపేతం చేయాలని నియోజకవర్గ మైనార్టీసెల్ పరిశీలకుడు రజాక్ అన్నారు. మంగళవారం కెరమెరి మంల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి పార్టీలో సముచిత స్థానం కల్పించిన డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్లప్ప, సుధాకర్, యూసుఫ్,బాబునాయక్, నాగు పటేల్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటి వద్దే ఓటింగ్



పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. గత శాసనసభ ఎన్నికల్లో 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు, 40 శాతం మించి వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఈ అవకాశం కల్పించింది.

- లోక్‌సభ ఎన్నికల్లోనూ అవకాశం
- వయోవృద్ధులు, దివ్యాంగులకు ఎన్నికల కమిషన్ వెసులుబాటు
- 12-డీ ఫారాలు అందజేస్తున్న బీఎల్‌వోలు
- అధికార యంత్రాంగం విస్తృత ప్రచారం
- జిల్లాలో 9,517 మంది ఓటర్లు

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 9: పార్లమెంట్ ఎన్నికల్లోనూ వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. గత శాసనసభ ఎన్నికల్లో 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు, 40 శాతం మించి వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఇంటివద్దే ఓటింగ్ పూర్తి చేశారు. ఈసారి వృద్ధుల విషయంలో వయోపరిమితిని 85 ఏళ్లకు పెంచింది. కొందరు వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఇలాంటి వారు ఓటుకు దూరం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. వారి ఇంటి వద్దకే ఎన్నికల సిబ్బంది వెళ్లి ఓటు వేయిం చేలా చర్యలు చేపట్టింది. ఇందుకు 12-డీ ఫారం పూర్తి చేయాల్సి ఉంటుంది. వీటిని బీఎల్‌వోలు వృద్ధులు, దివ్యాంగుల ఇంటికి వెళ్లి అందజేస్తున్నారు. ఈ నెల 22 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు సన్నద్ధమవుతున్నారు. తర్వాత పోలింగ్ మూడు రోజుల ముందు వీరితో ఓటు వేయిం చేలా ఎన్నికల సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని రెండు నియోజక వర్గాల పరిధిలో 9,517 వృద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఉన్నారు. వీరికి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహిస్తే 80 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సారి 100 శాతం ఓటింగ్ నమోద య్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. బీఎల్‌ఓలు ఫారం 12-డీని దివ్యాంగులు, వృద్ధులకు అందించి, దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారు.

● గత అసెంబ్లీ ఎన్నికల్లో..

జిల్లాలో ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లో వేల సంఖ్యలో వృద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఉన్నా గత అసెంబ్లీ ఎన్నికల్లో వందల సంఖ్యలో మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇంటి వద్ద ఓటు విషయం చాలా మందికి తెలియకపోవడంతో పాటు అప్పుడు బీఎల్‌వోలు ఫారం 12-డిని దివ్యాంగులు, వృద్ధులకు అందించినా భర్తీ చేశాక వారి నుంచి పూర్తి స్థాయిలో తిరిగి తీసుకోకపోవడంతో చాలా మంది ఓటు హక్కుకు దూరం కావ ల్సి వచ్చింది. ఈ సారి అలాంటి పరిస్థితి రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

● రెండు నియోజకవర్గాల పరిధిలో..

జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లో 85ఏళ్లు పైబడిన వృద్ధ ఓటర్లు 2,608 మంది ఉన్నారు. 40 శాతానికి పైబడి వైకల్యం కలిగిన దివ్యాంగ ఓటర్లు 6,909 మంది ఉన్నారు. వీరందరికి బీఎల్ వోలు 12-డీ దరఖాస్తు ఫారాలు అందజేస్తున్నారు. వీరికి పోలింగ్‌కు మూడు రోజుల ముందు ఓటు వేసేందుకు అవకాశం కల్పించనున్నారు. ఇందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. ఒక్కో బృందంలో ముగ్గురు అధికారులతో పాటు వీడియో గ్రాఫర్, మైక్రో అబ్జర్వర్, పోలీసు సిబ్బంది ఉంటారు. ఈ బృందాలు కేటాయించిన తేదీల్లో ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లారు. అక్కడే కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేసి రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఓటు వేయిస్తారు. ఈ ప్రక్రియంతా వీడియోలో చిత్రీకరిస్తారు.

80 శాతం పూర్తి..: వెంకటేష్ దోత్రే, కలెక్టర్



వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి వద్ద ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఈ మేరకు బీఎల్‌వోలు 12-డీ ఫారాలు అందజేస్తున్నారు. ఎన్నికల సిబ్బంది అక్కడికే వెళ్లి ఓటు వేయిస్తారు. దీనిపై విస్తృతంగా ప్రచారం చేశాం. ఇప్పటి వరకు 80 శాతం పూర్తయింది.



వృద్ధుడికి ఫారం అందజేస్తున్న బీఎల్‌వో

పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలి

- ఎస్పీ సురేష్‌కుమార్



బెజ్జూరు పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ సురేష్‌కుమార్

బెజ్జూరు, ఏప్రిల్ 9: ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లో రికార్డులు, కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ విదులు నిర్వహించా లన్నారు. మహారాష్ట్ర సరిహద్దు పోలీసు స్టేషన్ కావడంతో నిర్లక్ష్యంగా ఉండోద్దని సూచించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ ఉల్లంఘించకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాల న్నారు. చెక్ పోస్టుల వద్ద ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ రూ.50 వేల కంటే ఎక్కువ నగదు లభిస్తే సీజ్ ఏయాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగేలా చూడాలని పోలీసులకు సూచించారు. ఆయన వెంట డీఎస్పీ కరుణాకర్, సీఐ సాదీక్ పాషా, ఎస్సై విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి: పార్లమెంట్ ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలుచేయాలని జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ సిబ్బంది విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పోలీసు స్టేషన్ కేసులకు సంబంధించిన ఫైళ్లను, పోలీసు స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. సిబ్బంది పోలీసు స్టేషన్‌లోని ప్రతి గ్రామం గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలతో మమేకమై ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ఉత్తమ పని తీరు కనబర్చిన వారికి ప్రతిఫలం దక్కుతుందని తెలియజేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయి ఎన్నికల నియమావళి రాజకీయ పాఆర్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా పక్కా అమలు చేయానలి సూచిం చారు. ఆయన వెంట డీఎస్పీ కరుణాకర్,సీఐ సాదీక్ పాషా, ఎస్సై నరేష్ ఉన్నారు.

పార్టీ పటిష్టానికి పనిచేద్దాం

- ఎమ్మెల్సీ దండె విఠల్

పెంచికలపేట, ఏప్రిల్ 9: పార్టీ పటిష్టానికి అందరం కలిసి కట్టుగా పని చేద్దామని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మొట్లగూడ గ్రామంలో మంగళవారం చలి వేంద్రం ప్రారంభించారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు సమన్వయంతో పని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వరుసగా పార్లమెంట్, పంచా యతీ, మున్సిపాలిటీ ఎన్నికలు ఉన్నందున పార్టీ బలప రిచే అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపైఉం దన్నారు. అనంతరం పార్టీలో చేరిన పలువురికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏనుగు దాడిలో మృతిచెందిన కారు పోశన్న కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్, బి శ్రీనివాస్, శంకర్‌గౌడ్, సుధాకర్, కృష్ణ, ఆశన్న తదితరులు ఉన్నారు.

జోడేఘాట్‌ను సందర్శించిన ప్రత్యేకాధికారి

కెరమెరి, ఏప్రిల్ 9: కెరమెరి మండలం జోడేఘాట్‌ను మండల ప్రత్యేకాధికారి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి అనీల్‌కుమార్ సందర్శించారు. గ్రామంలో నిత్యం తాగునీటిసరఫరా గురించి, ఉపాధి హామీ పనులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. అనంతరం కుమరం భీం విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

లింగాపూర్, ఏప్రిల్ 9: మండల కేంద్రానికి చెందిన పవన్ అనే యువకుడు పదిరోజుల క్రితం ఉట్నూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబానికి గ్రామస్థులు జమ చేసిన 36వేల రూపాయలు మంగళవారం అందజేశారు. బాధిత కుటుంబానికి చేయూతనిస్తామని గ్రామస్థులు తెలిపారు.

నలుగురిపై కేసు నమోదు

దహెగాం, ఏప్రిల్ 9: దహెగాం మండల కేంద్రానికి చెందిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజుతెలిపారు. గ్రామ సమీపంలోని సర్వే నంబరు 235/అలో గల భూమిలో వేసిన స్తంభాలను చిలువేరు మణికంఠ, కృష్ణారెడ్డి భూమిని భూతే శోభ, భూతే నాగరాజు, భూతే దేవేందర్, జునగరి గణేశ్ అనే వ్యక్తులు ధ్వంసం చేసినట్లు తెలిపారు. కమలాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా ఉగాది వేడుకలు



ఆసిఫాబాద్‌లో ఉగాది పచ్చడి అందజేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్, ఏప్రిల్ 9: ఆసిఫాబాద్ పట్టణం, మండలంలో మంగళవారం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను ప్రజలు ఘనంగా ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సాయిబాబా ఆలయం, కేస్లాపూర్ హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో బీసీ సంఘం అద్వర్యంలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలలో పూజలు నిర్వహించి వానాకాలం సాగు పనులను శ్రీకారం చుట్టారు. అరక కట్టి మూడు సాళ్ల దుక్కులు దున్నారు. ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురువాలని, పంటలు బాగా పండాలని, అధిక దిగుబడి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఇళ్ల ముందు మహిళలు రంగు రంగుల ముగ్గులు వేసి, గుమ్మాలను మామిడి తోరణాలతో అలంకరించారు. పిండి వంటలు చేసుకుని సామూహిక భోజనాలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బిసి సంఘ నాయకులు డాక్టర్ రమేష్జక్కయ్యప్రణయి పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ రూరల్: పట్టణంలోని సందీప్‌నగర్ శివాలయంలో మంగళవారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, ముఖ్య వక్తగా జిల్లా సంపర్క ప్రముఖ్ కంటి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేశవరావు బలిరాంపంత్ హెగ్డేవార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గుండెటి కేశవరావు, మధుకర్, వేణుగోపాల్, శ్రీనివాస్, మధునయ్య, సంతోష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: పట్టణంలో మంగళవారం ఉగాది పండుగ వేడుకలను పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా షడ్రుచులతో కూడిన పచ్చడిని చేసుకున్నారు. పలు ఆలయాల్లో భక్తులు ఉదయం నుంచి రావడంతో రద్దీ పెరిగింది. పట్టణంలోని పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాంకిడి: ఉగాది పండుగను మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆలమాల్లో, ఇళ్ళల్లో ఉగాది పచ్చళ్లు చేసి ఈ ఏడాదంత మంచి జరగాలను కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణం చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమాల్‌పూరి సుధాకర్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంబెడ్కర్ యువజన సంఘం నాయకులు ఉప్రె విజయ్, విలాస్, విఠల్, అరుణ్ పాల్గొన్నారు.

సిర్పూర్(యు): మండలంలోని ఆదివాసీ ప్రజలు తమ సంస్కృతి సంప్రదాయం ప్రకారంగా ఉగాది పండుగను నిర్వహించారు. వ్యవసాయ పనులను ప్రారంభించారు. గుడాలతో ప్రత్యేక వంటకాలు చేసి తమ పశువులకు నైవేద్యం పెట్టారు.

కెరమెరి: ఉగాది పర్వదినాన్ని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో జరుపుకున్నారు. ఉదయాన్నే ఆయా గ్రామాల్లో ఆలయాల్లో పూజలు నిర్వహించారు. వ్యవసాయదారులు సాగు పనులకు తమ తమచేనులలో ప్రత్యేక పూజలు చేపట్టి పనులకు శ్రీకారం చుట్టారు.

లింగాపూర్: మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలను ప్ర జలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పంచాంగం వినిపించారు.

బెజ్జూరు: మండలంలో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిసేవించారు. సాయంత్రం పంచంగం వినిపించారు.

పెంచికలపేట: మండలంలో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిసేవించారు. ఆలయాల్లో సాయంత్రం పంచంగం వినిపించారు. ఉదయం వేళలో ఎద్దులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన రైతులు సాగు పనులు ప్రారంభించారు.

చింతలమానేపల్లి మండల వ్యాప్తంగా మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి సేవించారు. సాయంత్రం పంచంగం వినిపించారు. రైతులు ఉదయం వేళల్లో ఎద్దులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు.

దహెగాం: మండలంలో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో సాయంత్రం పంచంగం వినిపించారు.

సిర్పూర్(టి): మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిసేవించారు. బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు గంగ సత్యనారాయణ ఆధ్వర్యంలో సాయంత్రం పంచాంగం వినిపించారు.

కౌటాల: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో సాయంత్రం పంచాంగం వినిపించారు.



ఆసిఫాబాద్‌లో వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్న రైతులు



వాంకిడిలో పచ్చడి పంపిణీ చేస్తున్న నాయకులు



పెంచికలపేటలో పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు



సింగరేణి ప్రగతికి బాటలు వేయాలి



కేకే 5 గనిపై పచ్చడి పంపిణీ చేస్తున్న గని మేనేజర్ అల్లావోద్దీన్

మందమర్రి టౌన్, ఏప్రిల్ 9: క్రోధినామ సంవత్సరం గని ఉత్పత్తి ఉత్పాదకతలో ముందుండాలని, కార్మికులు, అధికారులు అనే తేడా లేకుండా ప్రగతికి బాటలు వేయాలని కేకే 5 గని మేనేజర్ అల్లావోద్దీన్ అన్నారు. మంగళవారం ఉగాది పండగ సందర్భంగా పచ్చడి పంపిణీకి హాజరయ్యారు. కార్యక్రమంలో రక్షణాధికారి రవికుమార్, అసిస్టెంట్ మేనేజర్ జశ్వంత్, సంక్షేమాధికారి కార్తిక్, పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, కంది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. మందమర్రి ఏరియా వర్కుషాపులో మంగళవారం ఉగాది పండుగ ఉత్సవాలను అధికారులు, కార్మికులు ఘనంగా నిర్వహించారు వర్కుషాపు ఇంచార్జి నాగరా జు నాయక్, బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఏరియా కార్యదర్శి భీమనాథుని సుదర్శన్‌లు కార్మికులు పచ్చడి, పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో వర్కుమెన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, గుర్తింపు సంఘం నాయకులు పెద్దపల్లి బానయ్య, రాజేషం, భూమయ్య, రాజేశ్వర్, సర్గన్, పోషాలు పాల్గొన్నారు.

ఐటీ చెల్లింపుతో కార్మికులకు ఆర్థిక భారం

- ఆచరణకు నోచుకోని తీర్మానాలు

మందమర్రి టౌన్, ఏప్రిల్ 9: దేశ ప్రగతికి మూల స్థంభా లుగా నిలుస్తున్న సింగరేణి కార్మికులకు ఐటీ పెను భారంగా మారుతోంది. ఒక్కో కార్మికుడికి ఏడాదికి సగటున లక్షల రూ పం లో కార్మికుల వేతనాలలో కోత పడుతుంది. దీన్ని రద్దు చేస్తామని పదే పదే జాతీయ సంఘాలతో పాటు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీర్మానం చేసినా ఆచరణకు నోచుకోలేదు. ఏటా నిర్దేశించిన లక్ష్యాలను సాధించి పెడుతున్నా ప్రభుత్వాలు తమను పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోతున్నారు. జాతీయ కార్మిక సంఘాలు ఐటీ రద్దు చేయాలని సభల్లో చెప్పడం తప్ప దీని గురించి ప్రణాళిక రూపొం దించి మినహాయింపు ఇచ్చిన సందర్భాలు లేవని చెబుతు న్నారు. అంతే కాకుండా కార్మికుల పెర్క్స్‌పై టాక్సు పడడంతో ఆర్థికంగా ఎంతో నష్టపోతు న్నారు. కార్మిక సంఘాలు రద్దు చేయాలని పదే పదే చెప్పినప్పటికీ ఇంకా ఇది కొనసాగు తూనే ఉంది. ఈ విషయంలో గుర్తింపు సంఘంతో పాటు ప్రతిపక్ష సంఘం ఐఎన్టీయూసీ కూడా మాట్లాడడం లేదని సీఐటీయూ నాయకులు విమర్శిస్తున్నారు. ఎన్నికల ముందు ఈసంఘాలు పెర్క్సుపై టాక్సులు యాజమాన్యమే చెల్లించాలని చెప్పారని, గెలిచిన తర్వాత ఏఐటీయూసీ ఎందుకు మాట్లాడలేదని మందమర్రి బ్రాంచి సెక్రెటరీ అల్లి రాజేందర్, బ్రాంచి అధ్యక్షులు వెంకటస్వామి ప్రశ్నించారు. ఎన్నికలు జరిగి 4 నెలలు కావస్తున్నా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని మండిప డుతున్నారు. ఈ విషయంలో తాము త్వరలోనే సింగరేణి వ్యాప్త కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. గోలేటి నుంచి కొత్తగూడెం వరకు ఉద్యమకార్యాచరణ ఉంటుందని, కలిసి వచ్చే సంఘాలను కులుపుకొని ఐటీ రద్దు, పెర్క్స్ యాజమాన్యం చెల్లించాలనే నినాదంతో ముందుకు వెళ్తామమని తెలిపారు.



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

ఆర్‌కే-6 గనిపై పూజలు

నస్పూర్, ఏప్రిల్ 9: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే-6 గని మైసమ్మ అమ్మవారి ఆలయంలో క్రోధి నామ సంవత్సరం ఉగాది నవరాత్రోత్సవాల సందర్భంగా ద ుర్గామాత మైసమ్మ వసంత నవరాత్రోత్సవాలు మంగళ వారం ప్రారంభమైయ్యాయి. గని మేనేజర్ తిరుపతి దంపతులు, యూనియన్ ప్రతినిధులు వసంత నవరా త్రోత్సవాలను ప్రారంభించారు. ఉదయం జరిగిన పూజా కార్యక్రమాల్లో మేనేజర్ దంపతులు కూర్చుని పూ జలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌కే-5,6 గ్రూప్ ఏజెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, ఏఐటీయుసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య, నాయకులు బాజీసైదా, వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, సేఫ్టీ ఆధికారి కాదాసి శ్రీనివాస్, డిప్యూటి మేనేజర్ కొమురయ్య, సంక్షేమాధికారి సునీల్ కుమార్, పిట్ ఇంజనీర్ శ్యాం, ఇంజనీర్ మహేశ్‌లతో పాటు కార్మికులు, అధికారులు పాల్గొన్నారు.

జైపూర్: జైపూర్‌లోని ఎస్టీపీపీలో మంగళవారం ఉగా ది పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం బసివిరెడ్డి ఉద్యోగులందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారులు ప్రసాద్, సుధాకర్, రమణ, మదన్‌మోహన్, వెంకటయ్య, ప్రభాకర్, ఏఐటీ యూసీ పిట్ సెక్రెటరీ సత్యనారాయణరెడ్డి, శివ ప్రసాద్, తదిత రులు పాల్గొన్నారు.

గనిపై కార్మికుల ఆందోళన

కాసిపేట, ఏప్రిల్ 9: లీవుల మంజూరులో అధికారులు అవలంబిస్తున్న విధానాన్ని నిరసిస్తూ మంగళవారం కాసిపేట2వ గనిపై కార్మిక సంఘం నాయకుడు సురేష్‌వర్మ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మేనేజర్ లక్ష్మీనారాయణ సమస్యలు లేకుండా చూస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.